జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 10 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 4

# నాటు తుపాకులు స్వాధీనం

- ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న అటవీ అధికారులు
- వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటాం...
- మురళి .. అశ్వారావుపేట రేంజ్ అధికారి



**అశ్వారావుపేట, ఏప్రిల్ 09, ప్రజాజ్యోతి:** మండలంలోని కంట్లం అటవీ ప్రాంతంలో నాటు తుపాకులతో సంచరిస్తున్న వ్యక్తులను అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్న ఘటన చోటు చేసుకుంది ... బుధవారం మండల అటవీ రేంజ్ అధికారి మురళీ తెలిపిన వివరాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కామవరం గ్రామానికి చెందిన కారం రవి,కామ మంగబాబు, వంజం నవీన్ అను ముగ్గురు వ్యక్తులు రెండు నాటు తుపాకులు ధరించి మండల పరిధిలోని అడవులలో

మిగతా 2 లో...



# వెలుగుతున్న లైట్లు... తిరుగుతున్న ఫ్యాన్లు..!



- సింగరేణిలో విద్యుత్ దుర్వినియోగం..!
- జియం కార్యాలయం, వైద్యశాలలో ఖాళీ కుర్చీలకు కూలర్లు, ఫ్యాన్లు
- విద్యుత్ ఆదాపై కార్మిక వాడల్లో ఆకస్మిక తనిఖీలు
- మరి అధికారుల కార్యాలయాల్లో దుర్వి నియోగంపై పట్టింపేది..!
- విద్యుత్ ఆదాపై సీ అండ్ ఎండి ఆదేశాలు భేఖాతర్

మనం సలహాలు ఇస్తాం.. కానీ మనం పాటించాల్సిన అవసరం లేదనేది సింగరేణిలో విద్యుత్ దుర్వినియోగాన్ని చూస్తే అర్థమవుతుంది. విద్యుత్ ఆదాపై కార్మిక వాడల్లో కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పించే అధికారులే విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడడం చెప్పకోదగ్గ విషయమనే చెప్పొచ్చు. అసలే వేసవికాలం కావడంతో విద్యుత్ వినియోగం ఎక్కువగానే ఉంటుంది. అలాంటిది విలువైన విద్యుత్తును ఇష్టానుసారంగా జిఎం కార్యాలయం, సింగరేణి వైద్యశాలలో దుర్వినియోగం జరుగుతుం దనడంలో అతిశయోక్తి లేదు.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## కుటుంబాన్ని వదిలి..
# అక్రమ సంబంధానికి మరిగి



**చుంచుపల్లి, ఏప్రిల్ 9, (ప్రజాజ్యోతి) :** మహాలక్ష్మి లాంటి ఇద్దరు ఆడపిల్లలను, భార్యను, కుటుంబాన్ని వదిలి అక్రమ సంబంధానికి మరిగాడు ఓ పోలీస్ కానిస్టేబుల్. పిల్లల ఆలనా, పాలనా, పోషణలపై దృష్టి సారించాల్సిన తండ్రే సుఖ సంబంధాల వైపు అలవాటు పడ్డాడు. ఆ తండ్రి నిర్వాకంతో పిల్లల భవిష్యత్తు దిక్కుతోచని పరిస్థితిలో అంధకారం అవుతుందని ఆ తల్లి ఆవేదన చెందుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండలంలో జరిగిన ఈ ఘటన అందరిని ఆలోచింప చేస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని సుజాతనగర్ మండలం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొర్ర బాలు(40) కి చుంచుపల్లి మండలం నందా తండాకి చెందిన నిరోష(32)తో 2011 లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడ సంతానం టీనా మాధురి (13), మృదులాశ (12). కొర్ర బాలు అక్రమ సంబంధాల వల్ల జరిగిన కుటుంబ కలహాల నేపథ్యంలో కోర్టు కేసుల వల్ల ఈ ఇరువురు కొన్ని నెలలుగా వేరువేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే కొర్ర బాలు చుంద్రుగొండ మండలం అన్నారం తండ కి చెందిన ఓ వివాహిత మహిళతో తిరిగి అక్రమ సంబంధం ఏర్పరచుకొని అదే గ్రామంలో కాపురం కొనసాగిస్తున్నాడు. అయితే ఈ సంబంధాన్ని బట్టబయలు చేసిన నిరోష పలుమార్లు పోలీసు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లిన అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించింది. తన భర్త దొంగతనంగా వేరే మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ కాపురం పెట్టాడని తెలుసుకున్న నిరోష.. ఆ మహిళ ఇంట్లోనే వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని చుంచుపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు ప్రజాజ్యోతి కి తెలిపింది.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను
# ఇంటింటికి ప్రచారం చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** ప్రతి వార్డులో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని, ప్రజలకు ఈ పథకాల లబ్ధిని వివరించాలని, అలాగే ఏప్రిల్ 14 డా. బి ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వ హించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలం పట్టణంలో జరిగిన బీజేపీ – క్రియాశీలక సభ్యుల సమ్మేళన సమావేశంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆరు హామీలను అమలు పరచకుండా ప్రజలకు నష్టం కలిగించే విధంగా పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెచ్చరిల్లుతున్నాయని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో

మిగతా 2 లో...

# గిరిజన యువతి ప్రాణాలు కాపాడిన ఏరియా ఆసుపత్రి వైద్యులు



**భద్రాచలం, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** గిరిజన యువతి ప్రాణాలను భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కాపాడారు. గత నెల మార్చి 8న పూసుకుప్ప రాంపూర్ ప్రాంతంలో బాంబ్ బ్లాస్ట్ జరిగి ఓ గిరిజన యువతి కాలికి తీవ్రగాయమై రక్తస్రావం కావడంతో చర్ల పోలీసుల సహకారంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసు కువచ్చారు. అప్పటికే మూడు రోజులు కావడంతో కుడికాలికి గ్యాస్ సోకవడంతో అత్యవసరంగా ఆర్థోపెడిక్ వైద్యులు దేవరాజు, మత్తు వైద్యులు నిఖిత, ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణల ఆధ్వర్యంలో



మిగతా 2 లో...

## అనాధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి) :** భద్రాచలం పట్టణానికి చెందిన కొండపల్లి హేమంత్ పుట్టినరోజు వేడుకలను తల్లిదండ్రులు సమక్షంలో కహాల్ ట్రైబల్ సర్వీస్ సొసైటీ అనాధాశ్రమం నందు ఘనంగా జరుపుకున్నారు.ఆశ్రమం లో పిల్లలందరి సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలందరికి కేకులు, మిఠాయిలు పంచి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి నవీన్ కుమార్, కొండపల్లి రాధికా, గుడ్లు రమ్య రెడ్డి, చంద్రమౌళి నాగ చైతన్య,యువన్ శ్రీరామ్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం



**టేకులపల్లి,ఏప్రిల్ 09, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని కోయగూడెం పంచాయతీ రావులపాడు గ్రామం నందు శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరం కాంతారావు,కంగళ అనిల్, ఈసం ప్రసాద్,గోగ్గల సీతయ్య, ధరవాత్ వెంకన్న, గొప్ప అబ్బాయ, ఇతర నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు





**ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ నాయకుడు అలీ జన్మదిన వేడుకలను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన కేకులను కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు పూనెం సురేందర్, డి. శివ కుమార్, చెరుకుమళ్ళ శంకర్, రమేష్ గౌడ్, సప్పిడి ప్రవీణ్, చీమల బక్కయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుతున్న లైట్లు.. తిరుగుతున్న ఫ్యాన్లు..!

- జియం కార్యాలయం, వైద్యశాలలో ఖాళీ కుర్చీలకు కూలర్లు, ఫ్యాన్లు
- విద్యుత్ ఆదాపై కార్మిక వాడల్లో ఆకస్మిక తనిఖీలు
- మరి అధికారుల కార్యాలయాల్లో దుర్వినియోగంపై పట్టింపేది..!
- విద్యుత్ ఆదాపై సీ అండ్ ఎండి ఆదేశాలు భేఖాతర్





**ఇల్లెందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** మనం సలహాలు ఇస్తాం.. కానీ మనం పాటించాల్సిన అవసరం లేదనేది సింగరేణిలో విద్యుత్ దుర్వినియోగాన్ని చూస్తే అర్థమవుతుంది. విద్యుత్ ఆదాపై కార్మిక వాడల్లో కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పించే అధికారులే విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడడం చెప్పుకోదగ్గ విషయమనే చెప్పొచ్చు. అసలే వేసవికాలం కావడంతో విద్యుత్ వినియోగం ఎక్కువగానే ఉంటుంది. అలాంటిది విలువైన విద్యుత్తును ఇష్టానుసారంగా జిఎం కార్యాలయం, సింగరేణి వైద్యశాలలో దుర్వినియోగం జరుగుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఒకవైపు సంస్థ సీ అండ్ ఎండి విద్యుత్ వినియోగాన్ని అవసరమైన మేరకు వినియోగించుకోవాలని విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడకూడదని చెబుతున్నప్పటికీ అధికారులే పెడచెవిన పెడుతుండడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇల్లందు ఏరియాకు దిశా నిర్దేశం చేసే జియం కార్యాలయంలోనే విద్యుత్ దుర్వినియోగం జరుగుతుందంటే పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చనేది వాస్తవం. అధికారులకు ఏమాత్రం విద్యుత్ ఆదాపై శ్రద్ధ లేదని ఖాళీగా ఉన్న కుర్చీలకు కూలర్లు, ఫ్యాన్లు తిరుగుతుండడమే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అధికారులు తమ కుర్చీలను వదిలి బయటకు వచ్చే సమయంలో విద్యుత్ ఆదాపై దృష్టి పెట్టుకొని ఫ్యాన్లు, లైట్లు, కూలర్లు ఆఫ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ అధికారులమని సిబ్బంది చూసుకుంటారనే ధీమాలో అలానే వదిలి వెళ్లడంతో అవి కాస్త విద్యుత్ దుర్వినియోగానికి దారి తీస్తుందని స్పష్టమవుతుంది. వాస్తవానికి ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగానికి బిల్లులు చెల్లిస్తుంటారు. కానీ సింగరేణిలో కార్యాలయాలు, క్వార్టర్లకు ఎటువంటి బిల్లులు లేక పోవడంతో ఇష్టాను సారంగా విద్యుత్తును వినియోగి స్తున్నారని, పట్టపగలే వెలుగుతున్న లైట్లు అవసరం లేకున్నా తిరుగుతున్న ఫ్యాన్లు, కూలర్లను బట్టి అర్థమవుతుంది.

### సింగరేణి సి అండ్ యండి ఆదేశాలు బేఖాతర్

సింగరేణిలో వేసవికాలంలో విద్యుత్తు ఆదా చేయాలని ఒకవైపు సీ అండ్ ఎండితో సహా ఉన్నతాధికారులు తగు సూచనలు ఇస్తున్నప్పటికీ వాటిని ఆచరించడంలో అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహారించడం గమనార్హం. విద్యుత్ ఆదాపై కార్మికవాడలో ఆకస్మిక తనిఖీలు చేపట్టే ఏరియా వర్క్ షాప్ అధికారులు సింగరేణి కార్యాలయాలలో మాత్రం విద్యుత్ దుర్వినియోగంపై దృష్టి సారించకపోవడం ఏమిటని పలువురు కార్మికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. దిశా నిర్దేశం చేసే అధికారులే నిబంధనలను పట్టించుకోకపోవడం ఏమిటని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి కార్యాలయం, వైద్యశాలలో విద్యుత్తు దుర్వినియోగం కాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులు కోరుతున్నారు.

## సింగరేణి పాఠశాలలో ఉచిత పాలిసెట్ శిక్షణ

- ఏరియా జిఎం వీసం కృష్ణయ్య



**ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియాలో 2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఏరియా జిఎం వీసం కృష్ణయ్య తెలిపారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి కాలరీస్ ఏయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 10 నుంచి పాలిసెట్ శిక్షణ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులును సంప్రదించాలన్నారు.

## ఘనంగా రేగా జన్మదిన వేడుకలు



**ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ కార్యాలయం వద్ద దిండిగల రాజేందర్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సత్యనారాయణ , ఎస్. రంగనాథ్, పరుచూరి వెంకటేశ్వర్లు, అజ్మీర భావ్ సింగ్ నాయక్, నెమలి ధనలక్ష్మి, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాత్తాల హరి కృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడగంచి వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, తోటకూర శ్రీకాంత్, ఘాజి, గడ్డి శ్రీను, కొండ్రు రవికాంత్, వార రమేష్, మూలుగుండు ఉపేందర్, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, బజారు సత్యనారాయణ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు తుపాకులు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)

వన్యప్రాణులను వేటాడేందుకు వచ్చారన్నారు. కావడిగుండ్ల సెక్షన్ అధికారి, కంట్లంకు చెందిన బిట్ అధికారి, కంట్లం బేస్ క్యాంప్ సిబ్బంది అడవిలో గస్తీ నిర్వహిస్తుండగా ఈ ముగ్గురు వ్యక్తులు నాటుపాకులతో అడవిలో సంచరిస్తూ కనిపించారన్నారు. అటవీ సిబ్బంది వెంటనే వారిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రెండు నాటు తుపాకులను స్వాధీనం చేసుకొని అశ్వారావుపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ కి తీసుకొచ్చి విచారించంగా వన్యప్రాణులను వేటాడేందుకే అడవులకు వచ్చినట్లు చెప్పారన్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్, జన ధన్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలు దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, వెంకన్న, సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్ సత్యనారాయణ, మహిళా మోర్చా నాయకురాలు కోటేశ్వరి, సమీర, శ్రీహరి, ఉపేంద్ర, శ్రీనివాస్, టైలర్ శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, టౌన్ ప్రెసిడెంట్ సాయి లక్ష్మణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతి ప్రాణాలు కాపాడిన ఏరియా ఆసుపత్రి వైద్యులు

(మొదటి పేజీ తరువాయి...)

మోకాలి కింది భాగం వరకు కాలు తొలగించారు. అనంతరం ఆ యువతిని ఏరియా ఆసుపత్రిలో ఏడు రోజులు చికిత్స తర్వాత అంబులెన్స్లో చర్ల సీహెచ్సీలో వైద్యం చేయడం జరిగింది. ప్రస్తుతం ఆ గిరిజన యువతి పూర్తిగా కాలు నయమై కోలుకోవడంతో తన ఇంటికి పంపారు. గిరిజన యువతి ప్రాణాలు కాపాడిన వైద్యులు, సిబ్బందికి కుటుంబసభ్యులతో పాటు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## యూనిఫాం సకాలంలో పూర్తి చేసి అందించాలి

- మండల విద్యాశాఖ అధికారి టి. రమ



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** విద్యార్థులకు సంభందించిన యూనిఫాం సకాలంలో అన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని మండల విద్యాశాఖ అధికారి టి. రమ అన్నారు. మండల వనరుల కేంద్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన యూనిఫామ్ క్లాత్ ను యస్ జి హెచ్ గ్రూప్ సభ్యులకు బుధవారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యస్ జి హెచ్ గ్రూప్ సభ్యులు ప్రతి పాఠశాలకు వెళ్లి ప్రతి విద్యార్థి కొలతలు తీసుకుని వాటిని ఒక రికార్డు నమోదు చేసుకున్న తరువాత మాత్రమే యూనిఫామ్ కుట్టడం మొదలు పెట్టాలని, యూనిఫామ్ సకాలంలో పూర్తిచేసి ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో 6,7 తరగతుల బాలురకు ప్యాంట్లు అధికారుల నుంచి ఆదేశాలు వచ్చినందున వీటిని అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏ పి ఓ జూపల్లి జగదీష్ మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు పనిని తనిఖీ చేస్తారని పాఠశాలల వారీగా యూనిఫామ్ తయారుచేసి సమాచారాన్ని రికార్డు నందు భద్రపరచుకొనవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్ట్రాంగ్ టీచర్ టీ.రామకృష్ణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీఅర్పీలు, మండల వనరుల కేంద్ర సిబ్బంది, ఐకెపి సిబ్బంది, యస్ జి హెచ్ సభ్యులు దాసు, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సంఘం శ్రీనన్న సేవలు మరువలేం

- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి :** సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ పదవి విరమణ పొందడం అభినందనీయమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. బుధవారం ఆయన పదవి వీరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు పోలీస్ సంఘం శ్రీనన్నగా పేరు పొందిన సూరిశెట్టి శ్రీనివాస్ ప్రజలకు, పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం కూడ ఆయన సేవలు ఇలానే అందిస్తు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కొత్తగూడెం పట్టణ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్, , శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ వితరణ



**టేకులపల్లి, ఏప్రిల్ 09, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని బోడు గ్రామం పరిధిలోని పాతర్లగడ్డ గ్రామంలో టేకులపల్లి మండలం యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి పాఠశాలకి సిలింగ్ ఫ్యాన్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండలం ఐవైసీ ఉపాధ్యక్షుడు చిలువేరు చంద్రశేఖర్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ భూక్యా వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారపు రవి కుమార్, కుంజా సాంబయ్య, సూరె వీరాస్వామి, మేకల స్వామి, పూజారి సంపత్, చింత కళ్యాణ్, శ్రీను, రఘు అంగనవాడి టీచర్ బండ రమణ గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలి

- కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలి
- షరతులు లేకుండా రైతుల 2 లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల విశ్వనాథం
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం,ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం ఎదుట ధర్నా
- కలెక్టర్ కు వినతి పత్రం అందజేత





**కొత్తగూడెం, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు ప్రత్యేకంగా బడ్జెట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం,రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొ రేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాధన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. మిర్చి కింటాకు 25 వేల రూపాయల ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పత్తికి కింటాకు 16 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ రైతు భరోసా ఇస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీ రు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ ఇచ్చి రైతులకు ఇచ్చేవారని గత పదిహేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్సిడీని ఎత్తివేసిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ ఇచ్చి రైతులకు యంత్రాలను అందించాలని కోరారు. అనాదిగా పోడు సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాల్సిందేనని, ఫారెస్ట్ అధికారులు కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని, రైతులు పోడు సాగుదారులు పట్ల గత ప్రభుత్వం వ్యవహరించిన విధంగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే పోరాటాలు చేయక తప్పదని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో రైతు సంఘం జిల్లా నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాస రావు, సలిగంటి శ్రీనివాస్, నారాటి రమేష్, సపావట్ రవి, విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, సీతారాం రెడ్డి, కుమారి హనుమంతరావు, వైఎస్ గిరి, గుగులోత్ రామచందర్, భూక్య దసురు, వెంకటేశ్వర్లు, ఇమ్మానుయేల్, లక్ష్మీపతి, నునావత్ గోవింద్, బండి నాగేశ్వరరావు, యూసుఫ్ పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

- సమసమాజ నిర్మాణంకోసం పోరాడిన నేతలే నేటి తరానికి ఆదర్శం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు
- ఘనంగా శేషగిరిరావు విగ్రహ పునప్రతిష్ఠ, బందెల నర్సయ్య విగ్రహావిష్కరణ
- ఎరుపుమయమైన రుద్రంపూర్ కార్మిక ప్రాంతం







**కొత్తగూడెం, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** కార్మిక వర్గంకోసం, పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెంటర్లో పునర్నిర్మించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బందెల నర్సయ్య విగ్రహాన్ని బుధవారం వారు ఆవిష్కరించారు. తొలుత నేతల చిత్రపఠాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులిర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ సింగరేణి ప్రధాన కార్యాలయంలో సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన శేషగిరిరావు నాడు నాటి బ్రిటీష్ తెల్లదొరల కార్మికుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలకు శ్రీకారం చుట్టారన్నారు. బొగ్గుగనుల్లో మహిళలు, పిల్లలతో పనిచేయించే విధాన్ని వ్యతిరేకించిన తొలితరం ఉద్యమకారుడు శేషగిరిరావు అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఈ ప్రాంతంలో బ్రిటీష్ దోరల నిరంకుషపాలనకు, రజాకార్ల దొపిడి వ్యవస్థ నిర్మూళనకోసం పోరాడిన ధీశాలి శేషగిరిరావు అని, అజ్ఞాత దళానికి నాయకత్వం వహించి పోరాడన్నారు. సింగరేణి, ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమల్లో ఎనిమిది గంటల పనివిధానం అమలు ఆయన పోరాట ఫలితమేనన్నారు. కార్మికవర్గం, ప్రజలకోసం పోరాడిన శేషగిరావుతోపాటు ఆయనతో సహచరులు రంగయ్య, పాపయ్యలు అప్పటి రజాకార్లు బూర్గంపాడు ప్రాంతంలో కాల్చి చంపారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులైన రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య సీపీఐ, ఏఐటీయూసీలో రాష్ట్ర స్థాయికి ఎదిగారని, కొత్తగూడెం ప్రాంతాల్లో పార్టీ, యూనియన్ విస్తరణకు ఎనలేని కృషిచేశారన్నారు. గని కార్మిక ఉద్యమాలకు, అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ఎన్నో విజయాలు సాదించారన్నారు. సి హెచ్ పి ఎస్ జిల్లా నేతగా, రాష్ట్ర నాయకుడిగా దళిత వర్గ సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. ఎలాంటి నేతను కొత్తగూడెం ప్రాంతం కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆశయాల సాధనకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలన్నారు. వాసిరెడ్డి మురళి, గనిగళ్ళ వీరస్వామి, తోట రాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, తాటి వెంకటేశ్వర్లు, డీ వెంకన్న, సరెడ్డి పుల్లా రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, జిల్లా సమితి సభ్యులు ధమాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, కంచర్ల జమలయ్య, రమణ మూర్తి, భూక్యా శ్రీను, భూక్యా దస్రు, పోలుమూరి శ్రీనివాస్, లక్ష్మిపతి, జక్కుల రాములు, కుమారి హనుమత్ రావు, బరిగల సంపూర్ణ, ఫహీమ్, రత్న కుమారి, మునిగడప వెంకటేశ్వర్లు, రామచందర్, వెంకటరమణ, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు, బందెల నరసయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.